క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలి



పార్టీ అధినేతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వజ్ర భాస్కర్‌రెడ్డి

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీల నిర్మాణం, కార్యాచరణ సమీక్ష, సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్గనైజేషన్ (యాక్టివిటీ) విభాగానికి సెక్రటరీగా వ్యవహరిస్తున్న వజ్ర భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. మండల స్థాయి నుంచి గ్రామ బూత్ స్థాయిల వరకు కమిటీల నిర్మాణం, ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదికను అధినేతకు అందజేశారు.

అనంతపురం తరలిన నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గ సమన్వ కర్త, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో జరిగిన నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశానికి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తొలుత న్యామద్దెల సర్కిల్‌లో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాల్లో అనంతపురం తరలివెళ్లారు.

పోస్టులు భర్తీ చేయండి



భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

గాండ్లపెంట: ఎన్‌పీకుంట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు బుధవారం పరిశీలించారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. కేజీబీవీలో ఖాళీగా ఉన్న అటెండర్, ఏఎన్‌ఎం పోస్టులను భర్తీ చేయాలని ఎస్‌ఓ రిహానాకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ప్రశాంత్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆనందరెడ్డి, సాయి, రెడ్డెప్ప, లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ఆంధ్ర జానపద మాధుర్యం



పరిశోధనపత్రాన్ని అందిస్తున్న సోమిశెట్టి సరళ

ధర్మవరం అర్బన్: కర్ణాటకలోని రామనగర జిల్లాలో ఈ నెల 28, 29 తేదీల్లో ఐఎఫ్‌ఆర్‌ఓ (ఇండియన్ ఫోక్‌లోర్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) వారు నిర్వహించిన సమావేశంలో ఆంధ్ర జానపద గీత పరిశోధనా పత్రాన్ని ధర్మవరం జానపద గాయని, పరిశోధకురాలు సోమిశెట్టి సరళ సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జానపద గీత పరిశోధన పత్రాన్ని సమర్పించడమే కాకుండా తన గాత్రంతో తెలుగు జానపద మాధుర్యాన్ని జాతీయస్థాయిలో వినిపించి ప్రముఖుల మన్ననలు పొందినట్లు వెల్లడించారు. జానపద నృత్యం, సంస్కృతి నేపథ్యంలో భారతదేశం మొత్తం స్వభావాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రముఖులు తెలిపారన్నారు.

స్నేహ బంధం గొప్పది



పౌరాణిక వేషధారణల్లో విద్యార్థులు

ధర్మవరం రూరల్: పట్టణంలోని రిషి పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్నేహ బంధం గొప్పతనాన్ని శ్రీకృష్ణ కుచేలుర కథ ద్వారా ప్రిన్సిపాల్ కరణ్ స్వరూపాసింగ్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పౌరాణిక వేషధారణలలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్‌రెడ్డి, సీఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ బాబు మోసాలు

- బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీలో వైఎస్సార్‌సీపీ నాయకులు

కదిరి టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు చేసిన మోసాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి వివరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కదిరి మున్సిపల్ పరిధిలోని 1, 2, 13, 14, 15, 36 వార్డుల్లో బుధవారం 'బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, జిల్లా కార్యదర్శి కె.వి.ప్రణీత్‌రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు గాలికొదిలేశారన్నారు. సూపర్ సిక్స్ హామీల వల్ల ఎంత మేరకు లబ్ధి కలిగిందంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 50 ఏళ్లకే బీసీలకు పింఛన్, కొత్త పింఛన్లలో ఏ ఒక్కటీ అమలు కాలేదని మండిపడ్డారు. ఇక క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.30 అదనంగా వసూలు చేస్తూ కూటమి నేతల జేబుల్లోకి వేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు వీటన్నింటినీ గుర్తుంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. అనంతరం 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' పథకాల అమలు తీరుకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర యాదవ్, కౌన్సిలర్లు షబ్బీర్, రామ్‌ప్రసాద్, ఆవుల స్వామి, కృపాకర్‌రెడ్డి, అహమ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా, సలీమ్, రమేష్ యాదవ్, ఇర్ఫాన్, అమీర్, మహబూబ్ ఖాన్, సమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



కదిరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా



హాజరైన జనం

నయవంచన బాబు నైజం

నల్లచెరువు: ప్రజలను నమ్మించి మోసం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నైజం అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి అన్నారు. పి.కొత్తపల్లిలో బుధవారం కన్వీనర్ రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల గురించి గొప్పగా చెప్పి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచించారని మండిపడ్డారు. అనంతరం హామీల అమలు తీరును తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూర్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కోనపల్లి రమణారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి, కదిరి నియోజకవర్గ ఎస్టీసెల్ కన్వీనర్ హైటెక్ రమణ, ట్రేడ్ యూనియన్ నాయకులు ఖాదర్‌వలి, మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, సర్పంచ్ యూసుఫ్, ప్రధాన కార్యదర్శులు సలీం, లక్ష్మీపతి, క్రిష్టానాయక్, మండల కార్యదర్శులు క్రిష్ణమూర్తి, గ్రామ కన్వీనర్లు వీరారెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి (జేసీబీ), నాయకులు రాజారెడ్డి, మహబూబ్‌బాషా, శంకర్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, పక్కీర్‌రెడ్డి, నజీర్, మన్మథరెడ్డి, జయచంద్రారెడ్డి, లోకేష్‌రెడ్డి, లక్ష్మి నరసారెడ్డి, వెంకటరమణ, ఆంజనేయులు, నరసింహులు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పి. కొత్తపల్లిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి

హాస్టల్‌లో మరుగుదొడ్ల అధ్వానం



విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్‌రెడ్డి

ధర్మవరం: వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టళ్ల పరిశీలన మూడోరోజు బుధవారం కొనసాగింది. పట్టణంలోని గుట్టకిందపల్లి బీసీ బాలుర వసతి గృహాన్ని వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్‌రెడ్డి సందర్శించి విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. బాత్రూమ్‌లోకి వెళ్లడానికి విద్యార్థులు భయపడుతున్నారన్నారు. ఇక కిటికీలకు మెష్‌లు లేకపోవడంతో రాత్రి పూట దోమలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. పాడుబడిన భవనాల్లో పెచ్చులూడి పడుతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, దివాకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబు మోసాలను ఎండగడదాం'



మండల మహిళా కన్వీనర్లతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



చిగిచెర్ల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: ఎన్నికల ముందు అలవికాని హామీలిచ్చి.. వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన చంద్రబాబు మోసాలను ఎండగట్టేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలంలోని టీవీ టవర్ సమీపంలో ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్‌లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంపై విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం నియోజకవర్గ మహిళా మండల కన్వీనర్లను ప్రకటించారు. రాప్తాడు మండల మహిళ కన్వీనర్‌గా వరలక్ష్మి, ఆత్మకూరు మండల మహిళ కన్వీనర్‌గా మంజుల, అనంతపురం రూరల్ మండల మహిళ కన్వీనర్-1గా ప్రమీల, అనంతపురం రూరల్ మండల మహిళ కన్వీనర్-2గా అనిత, రామగిరి మండల మహిళ కన్వీనర్‌గా సుమలత, చెన్నేకొత్తపల్లి మండల మహిళ కన్వీనర్‌గా రజిని, కనగానపల్లి మండల మహిళ కన్వీనర్‌గా బోయ దివ్యశ్రీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధ్యక్షురాలు ఉషారాణి, పాలచెర్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

రాప్తాడు: అధైర్య పడకండి.. మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం. ఏ సమస్య వచ్చినా తాను ముందుంటాను అని చిగిచెర్ల నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చిగిచెర్ల నారాయణ రెడ్డి, చిగిచెర్ల ముత్యాలమ్మ దంపతులను టీడీపీ నాయకులు గంగలకుంట గ్రామ పొలంలో భూ తగదా విషయంలో ఇటీవల హత్య చేసిన విషయం విదితమే. అప్పట్లో కుటుంబ సభ్యులను తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. బుధవారం ఆయన రాప్తాడుకు విచ్చేసి చిగిచెర్ల నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ నాయకులు 6 ఎకరాల భూమి కోసం అమ్మ అనే పిలుపు లేకుండా చేశారని ప్రదీప్ కుమార్ రెడ్డి బోరున విలపించాడు. మా అమ్మ, నాన్నను చంపిన ముగ్గురు నిందితులు ఇంకా బయటే తిరుగుతున్నారని వాపోయాడు. మీరే న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. చట్టపరంగా పోరాటం చేద్దామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ జూటూరు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల హక్కులను కాపాడండి



తాడిమర్రిలో ఏఎస్‌ఐ సూర్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

తాడిమర్రి: ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల హక్కులను కాపాడాలని జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు సాక్షి విలేకరి రఘునాథరెడ్డిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించాలని ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం తాడిమర్రి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ తలుపుల మండలం రాజన్నోళ్లపల్లి సర్పంచ్ సుగుణమ్మకు చెందిన బంగారు గొలుసును అదే గ్రామానికి చెందిన దుండగుడు ఎత్తుకెళ్లాడు. దీంతో బాధితరాలు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తుండగా ఆ సమయంలో విలేకరి రఘునాథ్‌రెడ్డి కనిపించడంతో దుండగుడి కుటుంబ సభ్యులు అకారణంగా అక్రమ కేసు పెట్టారని, ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని, పాత్రికేయులు హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి విలేకర్లపై అక్రమ కేసులు పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు, వీరబొమ్మ నాగరాజయ్య (అక్షర టైమ్స్), జర్నలిస్టులు చందమామ వీరనారప్ప (సాక్షి), గుమ్మడం ఓబుళపతి (విశాలాంధ్ర), అగిలే అనంతరెడ్డి (పబ్లిక్ టుడే), బండారు వెంకటేష్ (సూర్యశ్రీ) తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను సమష్టిగా అరికడదాం

పుట్టపర్తి టౌన్: మానవ అక్రమ రవాణాను పోలీసు అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు అందరూ సమష్టిగా కృషి చేసి అరికట్టాలని డీఎస్పీ విజయకుమార్ సూచించారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంగళకర డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ చాప్టర్ హెల్ప్ సంస్థ, జనజాగృతి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. డీఎస్పీ విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మానవ అక్రమ రవాణా నివారణకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో పోలీస్‌వ్యవస్థ, న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. జనజాగృతి సంస్థ డైరెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధంతోపాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యంతో పాటు వారికి జాప్యం లేకుండా పునరావాసం కల్పించడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాలోకి

ధర్మవరం అర్బన్: మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, పురుషులు, పిల్లలతో సహా మిలియన్ల మంది మానవ అక్రమ రవాణాకు బాధితులు అవుతున్నారని ఇలాంటి వాటికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చిట్టెమ్మ, త్రివేణి, పావని, షమీవుల్లా, గోపాల్‌నాయక్, పుష్పావతి, ఆనంద్, సరస్వతి, మీనా, ధనుంజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలపై ఏకరువు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

పుట్టపర్తి టౌన్: మౌలిక సదుపాయాల కోసం కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. సీసీ రోడ్లు, వీధిలైట్లు, అభివృద్ధి పనులు చేపట్టాలని కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో చైర్మన్ తుంగా ఓబుళపతి అధ్యక్షతన కమిషనర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాలపై చర్చ జరిపి అనంతరం ఆమోదించారు. కౌన్సిలర్ సూర్యాగౌడ్ మాట్లాడుతూ ఐదో వార్డులో సీసీ రోడ్డు సగం వేసి వదిలేశారని, దాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న తరుణంలో పట్టణం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, అధికారులు కౌన్సిల్ సభ్యులతో కూడా సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వైస్ చైర్మన్ తిప్పన్న మాట్లాడుతూ ఒకటో వార్డు సాయినగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌ను కోరారు. నాలుగో వార్డు కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి మట్లాడుతూ సత్యసాయి పూర్వ విద్యార్థులు ఉచితంగా క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం చేపడుతున్నారని, ఆ ప్రాంతంలో పైపులైను ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని, శానిటేషన్ మెరుగుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పర్యటించి సమస్యలు పరిష్కారిస్తామని, అందరి సహకారంతో పుట్టపర్తిని సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

2న ఫ్యాప్టో ధర్నా

గాండ్లపెంట: విద్యారంగ, ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆగస్టు రెండో తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ గౌస్‌లాజమ్ పిలుపునిచ్చారు. బుధవారం వారు మాట్లాడుతూ పాఠశాలలో బోధనేతర పనులతో విద్యాప్రమాణాలు హరించుకుపోతున్నాయన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

చెన్నేకొత్తపల్లి: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ఆదిశక్తి సొసైటీ లక్ష్యమని టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకురాలు మేరీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సంస్థ కార్యాలయ ఆవరణలో బుధవారం సొసైటీ 13వ వార్షిక మహాసభను సొసైటీ అధ్యక్షురాలు వెంకటలక్ష్మమ్మ, సీఈఓ రమీజాబీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేరీ మాట్లాడుతూ.. 4 కో-ఆపరేటివ్ సంస్థల కలయికతో తొమ్మిది మండలాల్లో ఆదిశక్తి సొసైటీ పని చేస్తోందన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మాట్లాడుతూ.. మహాశక్తి సమాఖ్య మహిళల అభ్యున్నతికి సుస్థిరంగా పని చేస్తోందన్నారు. అనంతరం సొసైటీ ఆర్థిక లావాదేవీలపై సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

ముదిగుబ్బ: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్‌ఐ ప్రసన్న, ఎంఈఓ రమణప్ప, ఇంజినీర్ ప్రసాద్, ఏఎస్‌ఐ నాగభూషణం ప్రజలకు సూచించారు. బుధవారం సివిల్ రైట్స్‌పై గాండ్లవారిపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులు, ప్రజల సమస్యలు, బాల్య వివాహాలు, మద్యపానం, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి, పలు చట్టాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి, వీఆర్‌ఓ, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

'సారథ్యం' జయప్రదం చేయండి

తాడిమర్రి: పుట్టపర్తిలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరగనున్న 'సారథ్యం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి సత్యకుమార్ కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ పిలుపునిచ్చారు. బుధవారం తాడిమర్రిలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జిల్లా కార్యదర్శి పోతలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, నాయకులు బిల్లే చంద్ర, నిడిగల్లు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

- కానిస్టేబుల్‌కు గాయాలు

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని కోన క్రాస్ వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ గాయపడ్డారు. వివరాలు.. మనోహర్ అనే కానిస్టేబుల్ కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. వ్యక్తిగత పనిపై కారులో అనంతపురము నుంచి పెనుకొండకు వెళ్తున్నారు. కోనక్రాస్ వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన మనోహర్‌ను 108లో అనంతపురము ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

జాతీయస్థాయి పోటీలకు అర్చన ఎంపిక



అర్చన

తనకల్లు: జాతీయస్థాయి షాట్‌పుట్ పోటీలకు కొక్కంటిక్రాస్‌కు చెందిన విద్యార్థిని అర్చన ఎంపికైంది. నెల్లూరులో జరిగిన షాట్‌పుట్ పోటీలతో పాటు కర్ణాటకలోని గడగ్‌లో జరిగిన పోటీల్లోనూ అర్చన ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలవడడంతో అండర్ -19 జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో ఆగస్టు 11 నుంచి జాతీయస్థాయి పోటీలు జరగనున్నట్లు విద్యార్థిని తండ్రి శ్రీనివాసులు తెలిపారు.

నేడు సీపీఐ జిల్లా మహాసభలు

ధర్మవరం: సీపీఐ జిల్లా రెండో మహాసభలు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ధర్మవరంలోని పీఆర్‌టీ సర్కిల్‌లో నిర్వహించనున్నారు. మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పిలుపునిచ్చారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, రామచంద్రయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ప్రజలు, కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సీహెచ్ సేవలు ఎనలేనివి



సీహెచ్‌ఓ లలితమ్మను సన్మానిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

తాడిమర్రి: వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్‌ఎంగా చేరి సూపర్‌వైజర్‌గా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్(సీహెచ్‌ఓ)గా లలితమ్మ ప్రజారోగ్యమే పరమావధిగా అందించిన సేవలు ఎనలేనివని వైద్యాధికారి హరిత కొనియాడారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సీహెచ్‌ఓ లలితమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చెన్నారెడ్డి, ఆప్తాలమిక్ అధికారి ఉరుకుందప్ప, హెల్త్ సూపర్‌వైజర్ రామ్‌కుమార్, పీహెచ్‌ఎన్ లక్ష్మీదేవి, ఆరోగ్య కార్యకర్తలు జానకీరామ్, హర్షవర్ధన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

తనకల్లు: అర్హులైన మైనార్టీ యువకులు రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి రూ.2 లక్షల రుణం మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. మరింత సమాచారం కోసం మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పుట్టపర్తి టౌన్: సమస్యలు పరిష్కరించాలని డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగంకు ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఉన్న ఆశావర్కర్ల సమస్యలు రాష్ట్ర కమిషన్ దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగేంద్రనాయక్, డీసీఎం త్రిలోక్‌నాథ్, డాక్టర్ సరిత, పుష్పలత, సురేష్, ఆశావర్కర్లు సౌభాగ్య, త్రివేణి, సుజాత, రామాంజనమ్మ పాల్గొన్నారు.

అంధకారంలో ఐసీడీఎస్ కార్యాలయం

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం అంధకారంలో ఉంది. ఈ కార్యాలయం పరిధిలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని దాదాపు 175 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిని పర్యవేక్షించే ప్రాజెక్టు అధికారిణితో పాటు సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది ఉంటారు. అలాగే మూడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇక్కడి నుంచే పౌష్టికాహారం సరఫరా చేస్తారు. అయితే రాత్రి సమయంలో ఈ కార్యాలయం వద్ద ఎలాంటి లైట్లు లేకపోవడంతో అంధకారంలో మగ్గుతోంది. అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం అర్బన్: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, ట్రెజరర్ వంకదారి మోహన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను వారు విడుదల చేశారు. ఆగస్టు మూడో తేదీన పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బెంగళూరు నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి వైద్యులతో శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.